# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:1

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.......................................................................................................................................

### పాటం:1 :భారతదేశం,భౌగోళిక స్వరూపాలు

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

క్రింది వాటికి సమాదానం వ్రాయండి .

1 .క్రింది వాటిలో వేరుగా ఉన్న దానిని గుర్తించండి .

1.డెహ్రాడూన్ 2.పాట్లిడూన్ 3.అలహాబాద్ 4.కొట్లిడూన్

2.చోటానాగపూర్ పీటభూమి దేనికి ప్రసిద్ధిగాంచినది .....................

3.a)మిష్మి కొండలు::అరుణాచల్ ప్రదేశ్ b)కచోరి కొండలు::............?

4.జతపర్చుము

| A | B |
|---|---|
| A.ఊటి | 1.ఉదకమండలం |
| B.టేరాయి | 2.చిత్తడి నేలలు |
| C.లూని నది | 3.థార్ ఎడారి |
| D.చిల్కసరస్సు | 4.ఓడిశా |
| E.అరోయ కొండ | 5.సుందర్బన్ |

పై వాటిలో సరికాని జత........................................

5.ప్రకటన:1.భారతదేశపు దక్షిణ చివరి ప్రాంతం అయిన ఇందిరా పాయింట్ నికోబార్ దీవులలో కలదు.

ప్రకటన:2.భారతదేశపు దక్షిణ ద్వీపకల్ప చివరి ప్రాంతం కన్యాకుమారి.

ఎ)రెండు సరైనవి బి) 1 మాత్రమే సి) 2 మాత్రమే డి) రెండూ కాదు

6.భారతదేశ భౌగోళిక స్వరూపాలకు సంభందించిన అంశాలను పరిశీలించండి.

పశ్చిమ కనుమలు తూర్పు కనుమలు




| పశ్చిమ కనుమలు | తూర్పు కనుమలు |
|---|---|
| .అన్నామలై కొండలు | చింతపల్లి |
| .పాలకొండలు | శేషాచలం కొండలు |
| .కార్డమం కొండలు | నల్లమల కొండలు |

ప్ర:పశ్చిమ కనుమలకు సంబంధించి ఒకటి తప్పుగా ఉన్నది.గుర్తించండి?

సెక్షన్:2 మార్కులు :2x1=2

7. 82.30 తూర్పు రేఖాంశం ఏ రాష్ట్రాల గుండా పోతుంది?

8. డూన్ అనగానేమి ?ఉదాహరణలు ఇవ్వండి .

సెక్షన్:3 మార్కులు :2x2=4

9.గంగా సింధు మైదానాలు అధిక జనసాంద్రత ను కలిగి ఉంది. ఇందుకు గల కారణాలు వ్రాయండి.

10. పడమర దిక్కున ఉన్న గుజరాత్ రాష్ట్రం తో పోల్చినప్పుడు అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం లో రెండు గంటలు ముందు సూర్యోదయం అవుతుంది.అయితే గడియారం లో మాత్రం సమయం ఒకేలా ఉంటుంది.ఇది ఎలా సాధ్యం?

సేక్టిన్:4 మార్కులు:1x4=4

11. హిమాలయాలు లేకపోతే భారత ఉపఖండం ఫైన శీతోష్ణస్థితి ప్రభావం ఏవిదంగా ఉండేది?

Or

భారత దేశం లోని ప్రధాన భూస్వరూపాలు ఏవి?వాటిని గురించి వివరిచండి.

సెక్షన్:5 మార్కులు:4x1/2=2

12. క్రింది వాటిని భారత దేశ పటంలో గుర్తించండి.

A. 1.కర్కట రేఖ పోయే ఒక రాష్ట్రం 2.థార్ ఎడారి 3.పాక్ జలసంధి 4.ఎవరెస్ట్

Or

B. 1.మాళ్వా పీటభూమి 2.మౌంట్ అభూ 3.చోటానాగపూర్ పీటభూమి 4.దక్షిణ భారత దేశంలో ఎత్తయిన శిఖరం.

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:2

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.......................................................................................................................................

## పాటం:2: అభివృద్ధి భావనలు

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక :క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి .

1.HDI లోని ముఖ్యమైన అంశాలు...........

1.ఆరోగ్యం 2.విద్య 3..................?

2.పాఠశాల విప్లవం ......................రాష్ట్రంలో మొదలైంది?

3.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి సరి అయినది?

1.హాజరు శాతం పెరుగుతుంది 2.తల్లిదండ్రుల ఆర్థిక స్థితి పెరుగుతుంది

3.పిల్లల అబ్యాసన సామర్ధ్యం పెరుగుతుంది 4.పోషకాహారం అందుతుంది

A) 1 & 3 B) 1 & 4 C) 2 & 3 D) 3 & 4

4.పంజాబ్ రాష్ట్రంలో లింగ నిష్పత్తి 880.ఈ సామాజిక సూచిక ఏమి తెలియ చేస్తుంది?..............

1.మహిళల వివక్ష 2.మహిళా సాదికారికత

5.అభివృద్ధి పట్ల వివిధ వ్యక్తుల ఆకాంక్షలు వేరుగా ఉంటాయి.ఎందుకంటే...........

A.ప్రజలు భిన్నంగా ఉంటారు B.అభిప్రాయాలు వేరుగా ఉండటం

C.జీవన ప్రమాణాలు భిన్నంగా ఉంటాయి D.అన్నీ సరి అయినవి

| | |
|---|---|
| ఆర్థిక కార్యకలాపాలు | కోళ్ల పరిశ్రమ,విద్యుత్,బ్యాంకింగ్,గనులు,వ్యవసాయం,నిర్మాణాలు |

6. పై పట్టికలోని అంశాల నుండి ద్వితీయ రంగం కిందికి వచ్చే రెండు ఆర్థిక కార్యకలాపాలను రాయండి.

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక :క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి

7.UNDP ని విస్తరిచండి ?

8.మానవ అభివృద్ధి అంటే ఏమిటి ?

సెక్షన్ :3 మార్కులు :3x2=6

గమనిక :క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి



9. పై చిత్రాన్ని పరిశీలించి క్రింది ప్రశ్నకు సమాధానం రాయండి.

ప్ర .పై చిత్రానికి సంబంధించి ఎవరు లాభం పొందుతారు,ఎవరు లాభం పొందరు?

10.

| | దేశం A | దేశం B |
|---|---|---|
| తలసరి ఆదాయం | 25000/ | 50000/ |
| ఆయు:ప్రమాణం | 70సం | 50సం |
| నికర హాజరు | 80% | 50% |

ప్ర :మానవాభివృద్ధి లో ఏదేశం మెరుగైన స్థితి లో ఉంది.ఎందుకు ?

11.తమిళనాడు లోని కూడంకులం లో నివసించే ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వివాదమేంటి ?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

గమనిక :క్రింది ప్రశ్నలలో ఒక దానికి సమాదానం వ్రాయండి

12.హిమాచల్ ప్రదేశ్ లో తలసరి ఆదాయం తక్కువున్నప్పటికీ పంజాబ్ కంటే మానవభివృద్ధి సూచికలో ముందుండటం అన్న వాస్తవం నేపధ్యంలో ఆదాయం యొక్క ప్రాముఖ్యత గురించి ఎటువంటి నిర్ధారణలు చేయవచ్చు ?

Or

ప్ర:దేశాల వర్గీకరణకు ప్రజల తలసరి ఆదాయం ఎంతవరకు ఆధారం అని నీవు భావిస్తున్నావు ?

శీల. రంగస్వామి & అబ్దుల్ రహీమ్

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:3

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.......................................................................................................................

## పాటం:3:ఉత్పత్తి,ఉపాధి

**సెక్షన్ :1** మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి .

1.మొదటి సమాచారం లోని సంబంధం ఆధారంగా రెండవ సమాచరాన్ని పూర్తి చేయండి .

1.రాజు ప్రభుత్వ ఉద్యోగి : సంపటిత రంగం

2.రాజేశ్వరి రోజువారి కూలి : ....................?

2.GDP అనగా ...................

3.వేరుగా ఉన్నదాన్ని గుర్తించండి.

1.ప్రాథమిక రంగం 2.ద్వితీయ రంగం 3.ప్రచ్ఛన్న నిరుద్యోగం 4.సేవా రంగం

4."ఇది నేరుగా వస్తువులను ఉత్పత్తి చేయదు,కాని ఉత్పత్తి మరియు ఇతర సేవలలో అవసరమైన సేవలను అందిస్తుంది ఇది ఏ రంగాన్ని సూచిస్తుంది .................?

5.GDP లో ఏ సేవలు లెక్కించబడవు ?

A)మహిళా పోలీస్ సేవలు B)మహిళా ఉపాధ్యాయ సేవలు C)పిల్లల సంరక్షణ సేవలు D)వ్యవసాయ మహిళా కూలీ

6.సరి అయిన వాఖ్య ని గుర్తించండి.

ఎ)1972-73 లో వ్యవసాయ రంగం అధికంగా ఉత్పత్తి ఉన్న రంగం.

బి )2009-10 లో సేవా రంగం అధికంగా ఉత్పత్తి ఉన్న రంగం.

పై వాఖ్యలలో సరి అయిన వాఖ్యం....

1 ) ఎ మాత్రమె 2 ) బి మాత్రమే 3 ) ఎ మరియు బి 4 ) రెండూ కావు

**సెక్షన్ :2** మార్కులు :2x1=2

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .

7.ఒక ఎకరా వరి పంటను కోయడానికి ఏడు మంది కూలీలు ఆవసరం కాగా అదే పనిని పది మంది కూలీలు చేస్తున్నారు....ఇది ఏ రకమైన నిరుద్యోగం క్రిందికి వస్తుంది ?

8. ప్రజా,సామాజిక,వ్యక్తిగత సేవలకు ఉదాహరణలు ఇవ్వండి.

## సెక్షన్ :3 మార్కులు :3 x2=6

**గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి .**

9.క్రింది పట్టికలోని ప్రశ్నలకు సమాధానం రాయండి.

- కింది పట్టిక భారత దేశంలో 1972–73లోనూ, తిరిగి 2009–10 అంటే 37 ఏళ్ల తర్వాత ఏ రంగంలో ఎంత మంది ఉపాధి పొందుతున్నారో తెలియచేస్తుంది.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972–73 | 74% | 11% | 15% |
| 2009–10 | 53% | 22% | 25% |

(అ) పై పట్టిక ద్వారా మీరు గమనించిన ప్రధాన మార్పులు ఏమిటి?
(ఆ) ఇంతకు ముందు మీరు చదివిన దాని ఆధారంగా ఈ మార్పులకు కారణాలు ఏమిటో చర్చించండి.

10. వ్యవస్థీకృత,అవ్యవస్థీకృత రంగాల గురించి రాయండి?

11.GDP ని ఎలా అంచనా వేస్తారు?

## సెక్షన్ :4 మార్కులు :1x4=4

**గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానం వ్రాయండి .**

12. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక ,ద్వితీయ ,తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి.

లేదా

"సేవా రంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది"..కొన్ని ఉదాహరణలతో వివరించండి.

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:4

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

..........................................................................................

## పాఠం:4:భారతదేశ శీతోష్ణస్థితి

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి .

1.క్రింది వాటిలో వేరువేరుగా ఉన్న దానిని గుర్తించండి.

1.భూమికి-నీటికి గల సంభంధం 2.ఉపరితల గాలి ప్రసరణ 3.భౌగోళిక స్వరూపం 4.రుతుపవనారంబం

2.ఖండాంతర శీతోష్ణస్థితి తో సంభందం ఉన్న ప్రాంతం.

ఎ) ఢిల్లీ బి) కోల్ కత్తా సి) ముంబాయి డి) చెన్నై

3.నైరుతి రుతుపవన కాలంలో వర్శచ్చాయ ప్రాంతం....

ఎ) దక్కన్ పీటభూమి బి) కాశ్మీర్ సి) నర్మదా లోయ డి) ఢిల్లీ

4.తప్పుగా ఉన్న వాఖ్యం ను గుర్తించండి.

1.పశ్చిమ విక్షోభాల వల్ల ఏర్పడే తుఫానులు రబీ కాలంలో సాగు చేసే గోధుమ పంటకు అనుకూలం.

2.భారతదేశం నైరుతి రుతుపవనాల వల్ల అధిక వర్షపాతం పొందుతుంది.

3.మైదానాల కన్నా కొండలు,పర్వతాల పైన అధిక ఉష్ణోగ్రత ఉంటుంది.

4.వేసవి ముగిసే సమయంలో పడే తొలకరి జల్లులను ఆంధ్రప్రదేశ్ లో మామిడి జల్లులు అంటారు.

5.ప్రదేశం A లో రాత్రి మరియు పగటి ఉష్ణోగ్రతల మద్య వ్యత్యాసం తక్కువ గా ఉంది,ప్రదేశం B లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎక్కువగా ఉంది". ఇందులో ఏ ప్రదేశం సముద్రానికి దూరంగా ఉంది?

6.మానవుల వల్ల భూగోళం వేడేక్కడానికి ప్రధాన కారణం.

ఎ) అడవుల పెంపకం బి) అడవుల నరికివేత సి) రెండూ సరైనవి డి) ఏది కాదు

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .

7.అక్టోబర్ వేడిమి అనగానేమి?

8.స్టేట్మెంట్:తూర్పు ప్రాంతంలో అధిక పీడనం,పడమర ప్రాంతంలో అల్ప పీడనం ఉంది.

ఇక్కడ గాలి ప్రసరణ ఏవిదంగా ఉంటుంది?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

9.క్రింది చిత్రాన్ని గమనించండి.




ప్ర: భోపాల్,ఢిల్లీ ల కన్నా కన్యాకుమారిలో శీతోష్ణస్థితి భిన్నంగా ఉండటానికి గల కారణం ఏమిటి?

10.లెహ్ ప్రాంతం కన్నా జైపూర్ ఎక్కువ వేడిగా ఉంటుంది.ఎందుకు?

సెక్షన్ :4 మార్కులు :2x4=8

గమనిక: క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

11."భారతదేశ వ్యవసాయం పూర్తిగా రుతుపవనాల మీద ఆధారపడింది".ఎందుకో వివరించండి?

లేదా

భూగోళం వేడెక్కదానికి మానవ కార్యకలాపాలు ఎంత వరకు కారణం తెల్పండి.

12.భారతదేశ పటంలో క్రింది ప్రాంతాలను గుర్తించండి.

A) 1.తిరోగమన పవనాల వల్ల అధిక వర్షం పొందే రాష్ట్రం 2.ఢిల్లీ 3.జైపూర్ 4.దక్కన్ పీటభూమి

లేదా

B) 1.కర్కట రేఖ 2.మామిడిజల్లులు పడే రాష్ట్రం 3.కేరళ 4.సిమ్లా

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:5

తరగతి:10 మార్కులు:17 సమయం :30 నిమిషాలు

.......................................................................................................

## పాటం:5:భారతదేశ నదులు,నీటి వనరులు

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి .

1.ఏ రెండు నదులు కలిసి గంగా నది గా ఏర్పడింది?

1.అలకనంద

2...???

2.క్రింది వాటిలో హిమాలయా నదీ వ్యవస్థకు చెందని నది?

ఎ)బ్రహ్మపుత్ర బి) సింధు సి) గంగా డి) మహానది

3.కింది భారతదేశ పటం ని పరిశీలించి అరేబియా సముద్రంలో కలిసే ఒక నది పేరు వ్రాయండి.



4.కింది సమాచారన్ని పరిశీలించండి.

| | |
|---|---|
| హిమాలయా నదులు | గంగా, బ్రహ్మపుత్ర ,సింధు |
| ద్వీపకల్ప నదులు | గోదావరి , కృష్ణ, మహానది |

ప్ర:పై పట్టికలో నదీ వక్రతలు ఉండని రెండు నదుల పేర్లు రాయండి?

5.కింది వాటిలో వేరుగా ఉన్న దానిని గుర్తించండి.

A) చంబల్ B) గండక్ C) కృష్ణ D) యమునా

6.మొదటి జతలోని సంబంధం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి?

1.గంగ : గంగోత్రి : 2. బ్రహ్మపుత్ర : .........?

<u>సెక్షన్ :2</u> మార్కులు :2x1=2

**గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .**

7.నదులను వాటి ప్రవాహం ఆధారంగా ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి.

| |
|---|
| గోదావరి,కావేరి,గంగ,పెన్నా,కృష్ణ ,మరియు మహానది |

8.నీటి పొదుపు గురించి రెండు నినాదాలు రాయండి.

<u>సెక్షన్ :3</u> మార్కులు :2x2=4

**గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .**

9.ఉపరితల నీటి వనరులలో 70% కలుషితం అయ్యాయి.కారణాలు ఏమిటి?

10.రాలెగావ్ సిద్ధి గ్రామం సాదించిన విజయంలో ఆదర్శ గ్రామ యోజనా పథకంలోని నాలుగు నిషేధాలను పేర్కొనండి?

<u>సెక్షన్ :4</u> మార్కులు :2x4=8

**గమనిక: క్రింది వాటిలో రెండు ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .**

11.'ప్రస్తుతం భూగర్భ జలాలే ప్రజలకు ప్రధాన నీటి వనరుగా ఉన్నాయి". నీటి వినియోగంపై కొన్ని పరిమితులు విదిస్తే బాగుంటుంది.దీనితో నీవు ఏకీభవిస్తున్నావా?నీ అభిప్రాయం తెల్పండి?

లేదా

ప్ర:పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాదానాలు రాయండి.




ఎ)ఉత్తర దిక్కున ఉన్న గంగా నది ఉపనడులేవి?

బి)అలకనంద,భగీరథి కలసి ఎక్కడ గంగా నదిగా మారింది?

సి)బ్రహ్మపుత్ర నది ని టిబెట్ లో ఏ పేరుతో పిలుస్తారు?

డి)బంగ్లాదేశ్ లో గంగా నదిని ఏ పేరుతో పిలుస్తారు ?

12.భారతదేశ పటంలో కింది నదులను గుర్తించండి.

A) 1.నర్మదా 2 .కృష్ణ 3 .గంగా 4 .బ్రహ్మపుత్ర

లేదా

B) 1. తుంగబద్ర 2. పులికాట్ సరస్సు 3. థార్ ఎడారి లో ప్రవహించే నది 4.మహానది

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:6

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.................................................................................................................................

**పాఠం:6 :ప్రజలు**

**సెక్షన్ :1** మార్కులు :6x1/2=3

క్రింది వాటికి సమాధానాలు వ్రాయండి..

1.ఈ చిత్రం ఏమి తెలియచేస్తుంది?




2.మొదటి జతలోని ససమాచారం మధ్య ఉన్న సంబంధం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

1.పిల్లలు:15 సంవత్సరాల లోపు,పని చేసే వయస్సు:.........?

3.లింగ నిష్పత్తి లో అసమానతలు తగ్గించడానికి సంబంధించి క్రింది వాటిలో వేరుగా ఉన్నదాన్ని గుర్తించండి.

A.విద్య B.బాల్య వివాహాలు C.శిశుమరణాలు D.మూడనమ్మకాలు

4.సరి అయిన వాఖ్యను గుర్తించండి .

1.భారత దేశంలో మహిళల సంఖ్య పురుషుల కంటే తక్కువగా ఉంది .

2. 0-5 సంవత్సరాల అబ్బాయిల కంటే జీవించే అమ్మాయిల సంఖ్య చాలా తక్కువ.

A. 1 సరైనది B.1&2 సరైనవి C.1&2 సరైనవి కావు D.B సరైనది

5.మొదటి పూర్తి జనాభా గణన ఎప్పుడు జరిగింది ?

6.2011 జనాభా లెక్కల ప్రకారం ...................

A)అతి తక్కువ లింగ నిష్పత్తి ఉన్న రాష్ట్రం హర్యానా

B)అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం పశ్చిమబెంగాల్

1) A ప్రకటన నిజం 2) B ప్రకటన నిజం 3) రెండూ నిజం 4) రెండూ తప్పు

**సెక్షన్ :2** మార్కులు :2x2=2

7.క్రింది పట్టికను గమనించి ప్రశ్నలకు సమాదానాలు ఇవ్వండి.

| రాష్ట్రం | హర్యానా | పంజాబ్ | AP | కేరళ |
|---|---|---|---|---|
| లింగ నిష్పత్తి | 879 | 895 | 993 | 1034 |

1.లింగ వివక్ష ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది ?

2.లింగ నిష్పత్తి లోని తేడాలను తగ్గించడానికి ఒక కారణం రాయండి ?

8."మనం ఎదోర్కొంటున్న సమస్యలన్నింటికీ జనాభా పెరుగుదలే ప్రధాన కారణం అని ప్రజలు నిందించడం మనం తరచుగా వింటుంటాము "దీని గురించి ఒక వాఖ్యంలో తెల్పండి.

సెక్షన్ :3 మార్కులు :3x2=6

9.లింగ సమానత్వం పైన రెండు నినాదాలు వ్రాయండి ?

10.క్రింద ఇచ్చిన సమాచారం ఆధారంగా గ్రాఫ్ తయారు చేయండి.

1000 మంది పురుషులకు ఎంతమంది మహిళలు ఉన్నారో తెలిపెదానిని లింగ నిష్పత్తి అంటారు.భారత దేశం లో 1951 లో 1000 మంది పురుషులకు 946 మంది మహిళలు ఉన్నారు.1991 లో 1000 మంది పురుషులకు 929, 2001 లో 933, 2011 లో 943 మంది మహిళలు ఉన్నారు.

11. గ్రాఫ్ ను పరిశీలించి క్రింది ప్రశ్నలకు సమాధానం రాయండి .

భారతదేశ జనాభా పిరమిడ్ ,2011




పురుషులు: శాతం: మహిళలు

ప్ర :ఎ) ఏ వయస్సు వారిలో ఎక్కువ జనాభా నమోదు చేయబడింది?

ప్ర :బి) పిరమిడ్ లోని అంశాలు ఏమి తెలియచేస్తున్నాయి?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

12.ఎ) భారతదేశం లో స్వాతంత్ర్యం తర్వాత జనాభా నిరంతరం పెరగడానికి గల కారణాలు ఏమిటి ?

( లేదా )

బి) భారతదేశం లో అధిక జనసాంద్రతకు గల కారణాలు ఏమిటి ?

అబ్దుల్ రహీం & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:7

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.....................................................................................................................................

## పాఠం:13:ప్రపంచ యుద్దాల మధ్య ప్రపంచం 1900-1950-1వ భాగం

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాధానం వ్రాయండి .

1.బ్రిటీషు మహిళలకు ఓటు హక్కు ఏ సంవత్సరంలో లభించింది?

2.కింది రహస్య కూటములకు సంబందించి భిన్నమైన దానిని గుర్తించండి.

ఎ)జర్మని బి)ఆస్ట్రియా-హంగరీ సి)ఇటలి డి)ఫ్రాన్స్

3.కింది సంఘటనలను కాలక్రమానుసారం వ్రాయండి.

ఎ)UNO ఆవిర్భావం బి)రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు సి)వర్సేయిల్స్ సంధి డి)USSR పై జర్మని దాడి

4.UNO ఆశయాలకు సంబందించి సరికాని అంశాన్ని గుర్తించండి.

ఎ)ప్రపంచ శాంతి బి)మానవ హక్కులను కాపాడటం సి)USA అభివృద్ధి కి కృషి చేయడం డి)సామాజిక అభివృద్ధి

5.మొదటి జతలోని సంబందం ఆధారంగా రెండవ జతను పూరించండి.

ఎ)మొదటి ప్రపంచ యుద్ధం::ఆస్ట్రియా యువరాజు హత్య బి)రెండవ ప్రపంచ యుద్ధం:: .......??

6.కింది దేశాలను వాటి స్థానాల ఆధారంగా ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి.

*డెన్మార్క్ , ఇటలీ , జర్మని , ఆస్ట్రియా

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి .

7."యుద్ధాల నివారణ" పై రెండు నినాదాలు వ్రాయండి.

8.క్రింది చిత్రాన్ని పరిశీలించి అది ఏ సందర్భానికి సంబంధించి తీసారో తెల్పండి. మరియు ఆ చిత్రాన్ని తీసినది ఎవరు?



<u>సెక్షన్ :3</u> మార్కులు :2x2=4

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .

9.యుద్ధాల వల్ల ఎలాంటి ప్రభావాలు సంభవిస్తాయి?

10. “పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలకు దారి తీసింది”…ఈ ప్రకటనతో మీరు ఏకీభవిస్తున్నారా?ఎందుకు?

<u>సెక్షన్ :4</u> మార్కులు :1x4=4

గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు మాత్రమే సమాదానం వ్రాయండి .

11.రెండు ప్రపంచ యుద్ధాలకు ప్రదాన కారణాల గురించి వ్రాయండి?

లేదా

ప్ర). చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని “తీవ్ర సంచలనాల యుగం” అని ఎందుకు పిలిచారు?

<u>సెక్షన్ :5</u> మార్కులు :4x1/2=2

గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు మాత్రమే సమాదానం వ్రాయండి .

12.ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి.

A) 1.తీవ్ర ఆర్థిక మాంద్యానికి గురైన దేశం 2.డాన్జింగు ఓడరేవు 3.ఇంగ్లాండ్ 4.మధ్యదరా సముద్రం

లేదా

B) 1.ఇంగ్లిష్ చానల్ 2.పారిస్ 3.అట్లాంటిక్ మహా సముద్రం 4.జార్ వంశస్థులు పాలించిన దేశం

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:8

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

..........................................................................................................

## పాటం:14:ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900-1950-భాగం-ii

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి .

1.మొదటి జతలోని సమాచారం మధ్య ఉన్న సంబంధం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

1.USA : పెట్టుబడిదారీ విధానం 2. USSR : ..........??

2.కింది సంఘటనలలో 1924 సంవత్సరంతో సంబంధం ఉన్నది .

1.ఆస్ట్రియా యువరాజు హత్య

2.వర్సేయిల్స్ సంధి

3.USSR ఆవిర్భావం

4.ముస్లిం లీగ్ ఏర్పాటు

3. “ఇదంతా అరేబియన్ రాత్రుల కథలలోని భూతం చేసిన మాయలా కనిపిస్తుంది” అని రవీంద్రనాథ్ ఠాగూర్ ఏ దేశం గురించి ఈ వాఖ్య చేశారు?

ఎ)USA బి) USSR సి) భారతదేశం డి) చైనా

4.సరికాని జతను గుర్తించండి

1.బ్రిటన్ : చర్చిల్ 2.అమెరికా : రూజ్వెల్ట్ 3.ఇటలీ : హిట్లర్ 4.రష్యా : లెనిన్

5.ఆర్థిక మాంద్యం కాలంలో ...........

ఎ)నిరుద్యోగం:-పెరుగుతుంది

బి)డిమాండ్ :-పెరుగుతుంది

సి)ధరలు :-................?

6.కింది దేశాలను దక్షిణం నుండి ఉత్తరం వైపుకు అమర్చండి.

* ఆస్ట్రేలియా ,ఫిలిప్పీన్స్ , జపాన్ , USSR

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .

7.ఆర్థికమాంద్య ప్రభావం నుండి USSR ఏవిదంగా బయట పడగలిగింది?

www.bestsocialteacher.com

8.ఆష్విట్జ్ కేంద్రాలు(మానవ మారణ హోమం) అనగానేమి ?

సెక్షన్ :3 మార్కులు :2x2= 4

**గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి .**

9.జర్మను ప్రజల శత్రువులుగా హిట్లర్ యూదులను ఎందుకు ఎంపిక చేసుకున్నాడు?

10.కింది పటాన్ని పరిశీలించండి.




ప్రశ్నలు:1.జపాన్ ఆధీనంలో ఉన్న రెండు దీవుల పేర్లు రాయండి?

2.జపాన్ నియంత్రణలో ఉన్న చైనా కు చెందిన ప్రాంతం?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

**గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాదానం వ్రాయండి .**

11.తీవ్ర ఆర్థిక మాంద్య ఫలితాల గురించి రాయండి.

లేదా

ప్ర:రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులు తెచ్చింది.అవి ఏమిటి?వాళ్ళు ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి?

సెక్షన్ :5 మార్కులు :4x1/2=2

**గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాదానం వ్రాయండి .**

12.కింది ప్రదేశాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

A)1.ఆర్థికమాంద్యం నుంచి బయటపడ్డ దేశం. 2.UNO ప్రదాన కార్యాలయం 3.పోలాండ్. 4.ఫ్రాన్స్

లేదా

B)1.WHO ప్రదాన కార్యాలయం 2.వీటో అధికారం ఉన్న ఒక దేశం 3.పసిఫిక్ మహాసముద్రం 4.సూయజ్ కాలువ

అబ్దుల్ రహీం & శీల రంగస్వామి

www.bestsocialteacher.com

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:9

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

..........................................................................................................

## పాటం:15:వలస పాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.కింది వాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

1.నాపాలం. 2. ఏజెంట్ ఆరంజ్. 3.ఫాస్పరస్ బాంబ్. 4.D2 బాంబ్

2.కింది దేశాలను వాటి స్థానాల ఆధారంగా తూర్పు నుండి పడమర కు అమర్చండి.

*నైజీరియా , వియత్నాం, భారతదేశం, USA

3. “సియావో షిమిన్” అనగానేమి ?

4.కింది వాటిని జతపర్చుము.

| | |
|---|---|
| 1.ప్రజాస్వామ్యం&సామ్యవాదం | a) సన్-యేట్-సేన్ |
| 2.సైనిక దేశం చేశాడు | b)చియాంగ్ కై షేక్ |
| 3.రైతాంగ విప్లవాలు | c)మావో జెడాంగ్ |
| 4.పర్యావరణ ఉద్యమం | d)కెన్ సారో వివా |

A)1a 2b 3c 4d B)1a 2c 3b 4d C)1b 2c 3a 4d D)1b 2a 3c 4d

5.మొదటి జతలోని సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

*నైజీరియా : బ్రిటీషు వలస ప్రాంతం, వియత్నాం :..........??

6.వియత్నాంలో నివసించే ఫ్రెంచి పౌరులను స్థానికంగా ఏమని పిలుస్తారు?

ఎ) జంకర్స్ బి) ఈబో తెగ సి) కోలన్స్ డి) యుద్ధ ప్రభువులు

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

7.యుద్ధ ప్రభువులను నియంత్రించడానికి సైనిక చర్యను ప్రారబించినది ఎవరు?

8.ఖండాంతర ఆఫ్రికా వాదం అనగానేమి?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

9.పౌరులపైన,అడవుల మీద నాపాలం,ఏజెంట్ ఆరంజ్ వంటి రసాయనిక ఆయుధాలను అమెరికా ఉపయోగించడం సరైనదేనా?మీ అభిప్రాయం చెప్పండి?

10.కింది పటాన్ని పరిశీలించండి.




ప్రశ్నలు:1.పై పటం ఏ దేశానికి సంభందిచినది?

2. ఈ దేశం ఏ ఖండంలో ఉంది?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

గమనిక: క్రింది ప్రశ్నకు సమాదానం వ్రాయండి.

11.భారతదేశం,వియత్నాంల లాగా స్వాతంత్ర్యం కోసం నైజీరియా మరీ అంత కష్టపడాల్సి రాలేదు.దీనికి కొన్ని కారణాలను పేర్కొనండి?

సెక్షన్ : 5 మార్కులు :4x1/2=2

గమనిక: క్రింది ప్రశ్నకు సమాదానం వ్రాయండి.

12.కింది ప్రదేశాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

ఎ) నైజీరియా బి)వియత్నాం సి) చైనా డి) USA

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:10

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.....................................................................................................

## పాఠం:16:భారతదేశ జాతీయోద్యమం-దేశ విభజన,స్వాతంత్ర్యం

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.కింది వాటిలో భిన్నమైన దానిని గుర్తించండి.

1.భారత జాతీయ కాంగ్రెస్ : నెహ్రు

2. భారత జాతీయ సైన్యం : శుభాష్ చంద్ర బోస్

3. ముస్లిం లీగ్ : మహమ్మద్ ఆలీ జిన్నా

4.నావల్ సెంట్రల్ కమిటీ : గాంధీ

2.కింది సంఘటనలను సరైన క్రమంలో రాయండి.

1.గాంధీ హత్య

2.ముస్లిం లీగ్ ఏర్పాటు

3.క్విట్ ఇండియా ఉద్యమం

4.ఆహారం కొరకు రాయల్ నౌకాదళం సమ్మె

3.కింది వాటిలో గాంధీజీ కి సంబంధం లేని అంశం.

1.సహాయ నిరాకరణ ఉద్యమం 2.క్విట్ ఇండియా ఉద్యమం

3.శాసనోల్లంఘన ఉద్యమం 4.వందేమాతర ఉద్యమం

4.బ్రిటన్ లో ఏ పార్టీ భారతదేశం స్వాతంత్ర్యం పొందటానికి ఎక్కువ సుముఖంగా ఉంది?

5.కింది సమాచారం పూర్తి చేయండి.

1.ప్రత్యక్ష కార్యాచరణ దినం : ముస్లిం లీగ్

2.చేయండి లేదా చావండి : ..............??

6.కింది వారిలో ఏ భారత జాతీయ నాయకుడు యుద్ధం ఆపాలని హిట్లర్ కు లేఖ రాశారు?

* ఠాగూర్ , తిలక్ , శుభాష్ చంద్ర బోస్ , మహాత్మా గాంధీ

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

7.కింది స్మారక చిహ్నం దేనికి సంభందించినది.



8.ఎవరి దౌత్యం విఫలమైన తర్వాత బ్రిటిష్ పాలనకు వ్యతిరేఖంగా గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించాడు? ఆ ఉద్యమం ఏ సంవత్సరంలో జరిగింది?

సెక్షన్ :3 మార్కులు :3 x2=6

గమనిక: క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

9.క్విట్ ఇండియా ఉద్యమం గురించి క్లుప్తంగా రాయండి?

10.తెభాగ ఉద్యమం గురించి రాయండి?

11.INA (భారత జాతీయ సైన్యం) గురించి రాయండి?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాదానం వ్రాయండి.

12.భారతదేశ విభజనకు దారి తీసిన వివిధ కారణాలు తెల్పండి?

లేదా

ప్ర:కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది.చర్చించండి?

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:11

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.............................................................................................................................

## పాఠం:17:స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాధానం వ్రాయండి.

1.కింది వాటిలో రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చిన విషయంలో తప్పుగా ఉన్న జత ఏది?

*భారత రాజ్యాంగం:1950 , నేపాల్ రాజ్యాంగం:2007 ,జపాన్ రాజ్యాంగం:1946

2.కింది వాటిలో భిన్నమైనది గుర్తించండి.

1.న్యాయశాఖ 2.రాజ్యాంగం 3.కార్యనిర్వాహక శాఖ 4.శాసన నిర్మాణ శాఖ

3.మొదటి జతలోని సమాచారం ఆధారంగా రెండవ జతను పూరించండి.

*అమెరికా అధ్యక్షుడు: సెక్రటరీస్, భారత రాష్ట్రపతి : ...................??

4. 1971 ఎన్నికలలో ఇందిరాగాంధీ ఇచ్చిన నినాదం ?

5.భారత రాజ్యాంగం కింది ఏ ప్రకటనతో ప్రారంబమవుతుంది.

ఎ)భారత పౌరులమైన మేము బి)సార్వభౌమాధికారం వంశ పారంపర్యంగా అనుభవించే మేము సి)మేము భారత పౌరులం

6.కింది సమాచారంను పూర్తి చేయండి.

*హరిసింగ్ : జమ్ము&కాశ్మీర్ , ముజిబుర్ రెహమాన్ : ...........??

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది వాటికి సమాధానం వ్రాయండి.

7.కింది చిత్రాన్ని పరిశీలించి అందులోని వ్యక్తి గురించి రెండు వాఖ్యలు రాయండి.



8.రాజ్యాంగ ప్రవేశికకు 1976 లో ఏ పదాలను అదనంగా చేర్చారు?

సెక్షన్ :3 మార్కులు :3x2=6

గమనిక: క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

9.చట్టాలు చేసే అంశాలను రాజ్యాంగంలో ఎన్ని జాబితాలుగా విభజించారు?ప్రతి జాబితాకి కొన్ని ఉదాహరణలు ఇవ్వండి?

10.భారత రాజ్యాంగ రూపకర్తలు ద్వంద్వ పౌరసత్వ విధానాన్ని ఎందుకు తిరస్కరించారు?

www.bestsocialteacher.com

11.ఈ చిత్రంలో చూపించిన సమానత,న్యాయం అన్న భావనను చర్చించండి.



సెక్షన్ :4 మార్కులు :1x4=4

12.భారత రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల గురించి చిన్న వ్యాసం రాయండి.

లేదా

ప్ర).గ్రాఫ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




రేఖాచిత్రం 1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.

ప్రశ్నలు:1.భారత రాజ్యాంగం ఎప్పటినుండి అమలులోకి వచ్చింది?

2. 1951-60 మధ్య ఎన్ని సవరణలు చేశారు?

3.ఏ దశాబ్దంలో ఎక్కువ సవరణలు చేశారు?

4.రాజ్యాంగాన్ని సవరించ వలసిన అవసరం ఏమిటి?

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

www.bestsocialteacher.com

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:12

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.........................................................................................................

## పాఠం:7:ప్రజలు-నివాస ప్రాంతాలు

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.కింది వాటిలో భిన్నమైనది గుర్తించండి

1.సువర్ణభూమి అంతర్జాతీయ విమానాశ్రయం 2.ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం

3.రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 4.బెంగుళూరు అంతర్జాతీయ విమానాశ్రయం

2.డిల్లీ జనాభా గణనీయంగా పెరగడానికి ప్రదాన కారణం?

1.వలసలు 2.జననాలు 3.మరణాలు 4.పై అన్నీ

3.ప్రతాప్ ఘడ్ కోట ఎక్కడ ఉంది?...................

4.కింది చిత్రం దేని గురించి తెల్పుతుంది.



5.కింది పటాన్ని గమనించి భారతదేశంలో రెండవ అతి పెద్ద నగరాన్ని గుర్తించండి.



6.ఏ నగరాన్ని సహజ ఓడరేవు నగరం అంటారు?

1.హైదరాబాదు 2.డిల్లీ 3.కొలకత్తా 4.విశాఖపట్నం

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

7.డిల్లీ ని మెగా సిటీ (మహానగరం) అని ఎందుకు పిలుస్తారు?

8.పట్టణీకరణ అనగానేమి?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

గమనిక: క్రింది ప్రశ్నలకు సమాధానం వ్రాయండి.

9.విశాఖపట్నం జనాభా గణనీయంగా పెరగడానికి గల కారణాలు రాయండి?

10.కాలానుగుణ వలసలు వెళ్ళే పిల్లలను పాటశాలలకు తీసుకురావడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుంది?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి.

11.వివిధ ప్రాంతాలను భారతదేశ జనాభా గణన విభాగం ఎలా నిర్వచిస్తోంది?పరిమాణం,ఇతర అంశాల రీత్యా వాటిని ఎలా వ్యవస్థీకరిస్తుంది?

లేదా

ప్ర: విమానాశ్రయ నగరం అంటే ఏమిటి?దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?

సెక్షన్ :5 మార్కులు :2x1/2=2

12.కింది ప్రదేశాలను భారతదేశ పటంలో గుర్తించండి.

1.ఢిల్లీ

2.చెన్నై

3.విశాఖపట్నం

4.కొలకత్తా

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:13

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

..............................................................................................

## పాఠం:8:ప్రజలు,వలసలు

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.రెండవ జతను పూరించండి.

1.USA:నైపుణ్యం గల కార్మికులు 2.పశ్చిమ ఆసియా : ................?

2.సరికాని జతను గుర్తించండి.

| జిల్లా/రాష్ట్రం | వలస వెళ్ళడానికి గల కారణం |
|---|---|
| A.బర్ధమాన్ జిల్లా | ......................చేపల ప్రాసెసింగ్ పరిశ్రమ లో పని |
| B.అస్సాం | .......................తోటలో పని చెయ్యడానికి |
| C.ఒరిస్సా | ........................గనులలో పని చెయ్యడానికి |
| D.మహారాష్ట్ర | ........................చేపల ప్రాసెసింగ్/చెరకు కోయడానికి |

3.కింది చిత్రం దేనికి సంబంధించినది.



4.మహారాష్ట్ర లో చెరకు కోతకు వెళ్ళే కార్మికులు ఏ రకమైన వలస కిందికి వస్తారు?

5.దక్షిణ భారతదేశంలో ఎక్కువగా వలసలు జరిగే రెండు రాష్ట్రాల పేర్లు రాయండి.



6.UNDP ని విస్తరించండి?

**సెక్షన్ :2 మార్కులు :2x1=2**

**గమనిక: క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.**

7.రెమిటెన్స్ అనగానేమి?

8.ఇమ్మిగ్రేషన్(వలసల చట్టం) అనగానేమి?

**సెక్షన్ :3 మార్కులు :2x2=4**

**గమనిక: క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.**

9.గ్రాఫ్ ను పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్ర:1.2001-2011 లో పట్టణ జనాభా ఎన్ని మిలియన్లు పెరిగింది?

2.పట్టణ జనాభా పెరగడానికి ప్రదాన కారణం ఏమిటి?

10.ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు ఎందుకు వలస వెళ్తున్నారు?

**సెక్షన్ :4 మార్కులు :1x4=4**

**గమనిక: క్రింది వాటిలో ఒక ప్రశ్నకు సమాదానం వ్రాయండి.**

11.పశ్చిమాసియా దేశాలలో భారతదేశం నుంచి నైపుణ్యం లేని కార్మికులనే ఎందుకు కోరుకుంటున్నారు?

లేదా

ప్ర :గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళటం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుంది?

సెక్షన్:5 మార్కులు:4x ½ =2

12.కింది ప్రదేశాలను భారతదేశ పటంలో గుర్తించండి.

1.పశ్చిమబెంగాల్ లోని మహానగరం 2.కోయానా ప్రాజెక్ట్ ఉన్న రాష్ట్రం

3.కర్ణాటక రాష్ట్ర రాజధాని 4.అధిక విదేశీ ఆదాయం పొందే రాష్ట్రం

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:14

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

..........................................................................................

## పాఠం:9:రాంపురం:గ్రామ ఆర్థిక వ్యవస్థ

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.సిక్కిం రాష్ట్రం లాగా 100% సేంద్రీయ రాష్ట్రంగా మారిన మరొక రాష్ట్రం ఏది?

2.కింది భారతదేశ పటంలో గుర్తించబడిన రాష్ట్రం ఏది?



3.వ్యవసాయేతర కార్యకలాపానికి ఒక ఉదాహరణ?

1.కలుపు తీయుట 2.కిరాణా షాపు 3.భూమిని చదును చేయుట 4.రవాణా

4.సరికాని వాఖ్యమును గుర్తించండి.

1.స్వేతవిప్లవం అనగా పాల ఉత్పత్తిని పెంచడం

2.బహుళ పంటల సాగు—ఒకటికంటే ఎక్కువ పంటలు వేయడం

3.HYV—అధిక దిగుబడినిచ్చే వంగడాలు

4.ముడిసరుకులు మరియు డబ్బును స్థిర మూలధనం అంటారు

5.కింది వాటిలో చిరుదాన్యం కానిది?

1.జొన్న 2.రాగి 3.గోధుమ 4.సజ్జ

6.MGNREGA ని విస్తరించండి........?

సెక్షన్ :2 మార్కులు :4x1=4

గమనిక: క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

7.రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థలో మీకు నచ్చిన ఎవైనా రెండు అంశాలను రాయండి?

8. “పర్షియన్ వీల్” అనగానేమి?

9.ఒకే విస్తీర్ణం ఉన్న భూమి నుంచి ఉత్పత్తిని పెంచడానికి ఉన్న వివిధ పద్ధతులు ఏమిటి?

10.భారతదేశం లోని పంట కాలాలను తెల్పండి?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

గమనిక: క్రింది ప్రశ్నలకు సమాదానం వ్రాయండి.

11. “భూగర్భ జల మట్టాలు ప్రమాదకరంగా తక్కువ స్థాయికి చేరుకున్నాయి”. భూగర్భ జలాలను పొదుపు చేయడంపై రెండు నినాదాలు రాయండి?

12.కింది గ్రాఫ్ ని పరిశీలించి దాని గురించి క్లుప్తంగా రాయండి?




సెక్షన్ :4 మార్కులు :1x4=4

13.భారతదేశంలోని వ్యవసాయ పంటల విధానాన్నివివరిచండి.

లేదా

ప్ర:ఇటీవల కాలంలో భారతదేశ వ్యవసాయ విధానాలలో వచ్చిన మార్పులు ఏమిటి?

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:15

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.................................................................................................

## పాఠం:10:ప్రపంచీకరణ

సెక్షన్ :1 మార్కులు :10x1/2=5

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.మొదటి జత ఆధారంగా రెండవ జతను పూరించండి.

1.కార్గిల్ ఫుడ్స్ : ఫారఖ్ ఫుడ్స్ 2.మహీంద్రా & మహీంద్రా : ...........??

2. SEZ ని విస్తరించండి.........................

3.అంతర్జాతీయ వాణిజ్యంలో సరళీకృత విధానాలు ఏర్పడేలా చూసే ఉద్దేశ్యంతో పని చేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఏది?

1.WHO 2.WTO 3.WMO 4.ILO

4.బహుళజాతి సంస్థలు రావడం వల్ల కలిగే లాభాలు................

1.ఉపాధి అవకాశాలు పెరుగుతాయి 2.ఖరీదైన వస్తువులు తక్కువ ధరకే లభిస్తాయి

3.రవాణా సౌకర్యాలు పెరుగుతాయి 4.పై అన్నీ

5.ఈ చిత్రానికి ఒక ఊహాత్మక వ్యాఖ్య రాయండి.ఇది ప్రపంచీకరణ గురించి ఏమి చెబుతుంది?




6.పునర్నిర్మాణం,అభివృద్ధికి అంతర్జాతీయ బ్యాంకు ను(IBRD) అంతర్జాతీయ అభివృద్ధి సంఘాలను(IDA) కలిపి ప్రపంచ బ్యాంకు గా వ్యవహరిస్తారు. ఈ క్రింది దేశాలలో ఏ దేశం వీటి పనిని ఎక్కువగా నిర్దేశిస్తుంది?

1.USA 2.జపాన్ 3. ఫ్రాన్స్ 4.ఇండియా

7.బహుళజాతి సంస్థలతో స్థానిక సంస్థలు కలసి ఉత్పత్తి చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి?

1.బహుళజాతి సంస్థల నుండి డబ్బు ప్రవాహం 2.సాంకేతిక పరిజ్ఞాన సహకారం 3..............??

8.కింది ఏ దేశాలు ప్రపంచీకరణ వల్ల ఎక్కువ ప్రయోజనాలు పొందుతున్నాయి?

1.అభివృద్ధి చెందుతున్న దేశాలు 2.ధనిక దేశాలు 3.అభివృద్ధి చెందిన దేశాలు

9.బహుళజాతి సంస్థలు పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఏమిటి?

1.వారి సంపదను పెంచుకోవడానికి 2.వారి సొంత ప్రయోజనాల కోసం

3.వారి దేశాల ప్రయోజనాల కోసం 4.పేద ప్రజల సంక్షేమం కొరకు

10.ప్రపంచీకరణ జరగడంలో రాజకీయ,సాంస్కృతిక,ఆర్థిక కోణాలున్నాయి.అయితే కింది వాటిలో ఒకటి ప్రపంచీకరణకు దోహద పడనీ అంశం ఏది?

1.అరబ్ వసంతం 2.ప్రకృతి వైపరీత్యాలు 3.పౌర యుద్ధం 4.ప్రభుత్వంలో జోక్యం

సెక్షన్:2 మార్కులు:2x1 =2

11.విదేశీ పెట్టుబడులు అనగానేమి ?

12.ప్రపంచీకరణ అనగానేమి?

సెక్షన్:3 మార్కులు:2x12 =4

13.ప్రపంచీకరణ భారతదేశం పై ఎలాంటి ప్రభావం చూపించిందో వివరిచండి?

14.బహుళజాతి సంస్థలు తన కార్యకలాపాల నిర్వహణకు ఒక ప్రాంత ఎంపికలో ఎలాంటి ప్రమాణాలు పాటిస్తాయి?

సెక్షన్:4 మార్కులు:1x4=4

15. “ప్రపంచీకరణ ఒక శాపం లేదా ఒక వరం లాంటిది” వివరిచండి.(“ప్రపంచీకరణ ప్రభావం ఒకే రకంగా లేదు” ఈ వ్యాఖ్యాన్ని వివరిచండి.)

లేదా

ప్ర: ప్రపంచీకరణలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క పాత్రను వివరిచండి.

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:16

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

..........................................................................................

## పాఠం:11:ఆహార భద్రత

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.కింది ప్రకటనను పరిశీలించి సరైన సమాధానం గుర్తించండి.

A).జాతీయ ఆహార భద్రత చట్టం -2013

B).జాతీయ ఆహార భద్రత చట్టం భారతదేశ మొత్తం జనాభా కు వర్తిస్తుంది.

1.A మాత్రమే 2.B మాత్రమే 3.రెండూ సరైనవే 4.రెండూ కాదు

2.మొదటి జతలోని సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

*రోజుకు తీసుకోవలసిన ఆహారం (కాలరీలలో ).........

1.పట్టణ ప్రాంతం : 2100 కాలరీలు 2. గ్రామీణ ప్రాంతం : ................?

3.తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

A).NIN—— జాతీయ పోషకాహార సంస్థ(హైదరాబాదు)

B).PDS—— ప్రజా పంపిణీ వ్యవస్థ

C).MSP—— కనీస మద్దతు ధర

D).ICDS—— సమగ్ర శిశు పంపిణీ పథకం

4.ప్రపంచంలో అత్యంత పెద్ద పాటశాల భోజన పథకం ఏది?

5.పోషకాహార నిపుణుడి సలహా ప్రకారం ......భారతదేశంలో సగటున ప్రతి వ్యక్తి రోజుకి తీసుకొనే ఆహారానికి సంభందించి సరికాని అంశం ఏది?

A) రోజుకు 300 గ్రాముల కూరగాయలు B) 100 గ్రాముల పళ్ళు C) 300 మిల్లి లీటర్ల పాలు D) 365 కోడి గుడ్లు

6.పురుషులలో తీవ్ర శక్తి లోపం(BMI<18.5) 35%, మరియు అధిక బరువు/ఊభకాయం(BMI>25) 10% గా ఉంది .

అదే మహిళలో తీవ్ర శక్తి లోపం 35% కాగా,అధిక బరువు/ఊబకాయం 14% గా ఉంది.

ప్ర: ఇద్దరిలో ఎవరు ఎక్కువ ఊభకాయంతో భాధపడుతున్నారు?

A) పురుషులు B) మహిళలు

సెక్షన్ :2 మార్కులు:4x1=4

7. "బఫర్ నిల్వలు" అనగానేమి?

8.ఆహార భద్రత గురించి కింది పోస్టర్ ఏమి తెలియచేస్తుంది?




9.ప్రభుత్వ పాటశాలలో మద్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రదాన కారణం ఏమిటి?

10.కింది వ్యాఖ్యాన్ని సరి చేసి రాయండి.

"ఆహార ఉత్పత్తిలో పెరుగుదల మాత్రమే ఆహార భద్రతను పెంచుతుంది"

సెక్షన్:3 మార్కులు:2x2=4

11.ప్రజా పంపిణీ వ్యవస్థ అమలులో మీరు గమనించిన రెండు లోపాలను రాయండి.

12. "జాతీయ ఆహార భద్రతా చట్టం" ని మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి తగిన సూచనలు రాయండి.

సెక్షన్:4 మార్కులు:1x 4=4

13. "ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రజలకు ఆహార భద్రత ఉండేలా చూడగలదు" ఈ వ్యాఖ్యానికి మద్దతుగా వాదనలు పేర్కొనండి?

లేదా

ప్ర: ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాటశాల విద్యార్థులకు మరింత నాణ్యమైన భోజనం అందించడానికి ఏ పథకాన్ని ప్రవేశపెట్టింది? ఆ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు రాయండి.

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:17

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.........................................................................................................................

## పాఠం:12:సమానత-సుస్థిర అభివృద్ధి

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.CNG ని విస్తరించండి.

2.మొదటి జతలోని సంబధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

A)చిప్కో ఉద్యమం :సుందర్ లాల్ బహుగుణ B)నర్మదా బచావో ఆందోలన్: ..........?

3. "సైలెంట్ స్ప్రింగ్" పుస్తక రచయిత.............

1.ఎరిక్ 2.బావా మహాలియా 3.సుందర్ లాల్ బహుగుణ 4.రాచెల్ కార్సన్

4. "వనరులను అందించడంలో పర్యావరణ సామర్థ్యాన్ని" ఏమంటారు?

1.పర్యావరణ వనరుల సరఫరా విధి 2.శుద్ధి చేసే విధి 3.వాయు కాలుష్యం 4.పర్యావరణం

5. "వాళ్ళు అంతరించి పోయేముందు"(బిఫోర్ దే పాస్ అవే) అన్న పుస్తకంలో అంతరించి పోయే జాతులకు సంబంధించి భిన్నంగా ఉన్నదేది ?

1.మస్సాయి యోధులు 2.జహీరాబాద్ ప్రజలు 3.యుర్తా గిరిజనులు 4.కియాంగ్ గిరిజనులు

6. "జీవించే హక్కు" ని తెలిపే అధికరణ ఏది ?

సెక్షన్:2 మార్కులు:4x1=4

గమనిక: కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

7. శుద్ధి చేసే విధి అనగానేమి ?

8.సుస్థిర అభివృద్ధి అనగానేమి?

9.జీవ వైవిద్యం అనగానేమి?

10.కింది చిత్రం పరిశీలించి పర్యావరణం నేపద్యంలో దీనికి ఒక శీర్షిక సొంతంగా రాయండి ?



సెక్షన్:3 మార్కులు:2x2=4

గమనిక: కింది ప్రశ్నలకు సమాదానాలు రాయండి.

11.చిప్కో ఉద్యమం గురించి రాయండి.

12.ఖనిజాలు,ఇతర సహజ వనరులను వేగంగా సగ్రహించడం వల్ల భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలు దెబ్బతింటాయి. మీరు ఏకీభవిస్తారా ?

సెక్షన్:4 మార్కులు:1x4=4

గమనిక: కింది వాటిలో ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానం రాయండి.

13. "దీని అర్థం మనం ప్రగతిని సాధించగూడదని కాదు.ప్రగతితో పాటు పర్యావరణ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి. సమానత, న్యాయం అన్న భావనలను పరిగణలోకి తీసుకోవాలి. పేదరికం నుంచి బయటపడటానికి పర్యావరణ రీత్యా సుస్థిర మార్గాన్ని కనుగొనాలి. ఇది అత్యంత తేలికైన పని కాదు. అయితే ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి".

ప్రశ్న: సుస్థిర అభివృద్ధి కోసం జరుగుతున్న ప్రయత్నాలేవీ ?

లేదా

ప్ర: జీవించే హక్కుకు ఎండోసల్ఫాన్ ఎలా భంగం కలిగించిందో వివరించండి.

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:18

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.......................................................................................................................

## పాఠం:18:స్వతంత్ర భారతదేశం(1947-1977)

సెక్షన్ :1 మార్కులు :10x1/2=5

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.మొదటి జతలోని సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

A) తెభాగ ఉద్యమం : బెంగాల్ B) హిందీ వ్యతిరేఖ ఉద్యమం : ...........?

2.కేంద్ర,రాష్ట్రాల మధ్య వ్యవహార భాష గా కింది వాటిలో ఏ భాష ను ఎంపిక చేశారు?

1. తెలుగు 2. తమిల్ 3. ఇంగ్లీష్ 4. హిందీ

3.రాష్ట్రాల పున:వ్యవస్తీకరణ సంఘం లోని సభ్యులకు సంబంధించి భిన్నంగా ఉన్న సభ్యుడు ఎవరు?

1.నెహ్రు 2.ఫజల్ ఆలీ 3.KM.ఫణిక్కర్ 4. కుంజ్రు

4.ప్రజా ప్రతినిధుల చట్టం లోని కొన్ని అంశాలను అతిక్రమించారంటూ ఎవరి లోక్ సభ ఎన్నికను అలహాబాద్ కోర్ట్ రద్దు చేసింది?

1.నెహ్రు 2. ఇందిరా గాంధీ 3. రాజీవ్ గాంధీ 4.లాల్ బహదూర్ శాస్త్రి

5.కింది సంఘటనలను కాలక్రమానుసారం రాయండి.

1.మేఘాలయ రాష్ట్ర ఆవిర్భావం 2.తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం

3.పంజాబ్ రాష్ట్ర ఆవిర్భావం 4.J&K రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పడటం

6.స్వాతంత్రానంతరము స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసినది?

1.గాంధీజీ 2.నెహ్రు 3.సర్దార్ వల్లభాయి పటేల్ 4.BR.అంబేద్కర్

7. “వ్యవసాయం” నకు అధిక ప్రాముఖ్యత ఇచ్చిన పంచవర్ష ప్రణాళిక .................

8.జతపర్చుము.

| | |
|---|---|
| 1.గరీబీ హటావో | a)1971 |
| 2.అత్యవసర పరిస్థితి | b)1973 |
| 3.అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం | c)1975 |

A) 1a 2b 3c B) 3c 2b 1a C) 1a 2c 3b D) 1b 2a 3c

9.మొదటి జతలోని సమాచారం ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

1.ప్రైవేటు బ్యాంకుల జాతీయాకరణ,రాజభరణాల రద్దు: ఇందిరా గాంధీ

2.భూసంస్కరణలు,సహకార సంఘాలు: .................................?

10.ప్రస్తుతం రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు సంభందించి సరి అయినది ఏది?

A) 29 రాష్ట్రాలు,6 కేంద్ర పాలిత ప్రాంతాలు B) 27 రాష్ట్రాలు,7 కేంద్ర పాలిత ప్రాంతాలు

C) 28 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలు D) 26 రాష్ట్రాలు,6 కేంద్ర పాలిత ప్రాంతాలు

సెక్షన్ :2 మార్కులు :2x1=2

11.కింది చిత్రం దేనికి సంభందించింది.



12.వ్యవసాయ రంగం నుంచి కార్మికులు ఇతర రంగాలలో పని చేయడానికి నెహ్రు అనుసరించిన వ్యూహాలు ఏమిటి?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

13.పటాన్ని గమనించి కింది ప్రశ్నలకు సమాదానం రాయండి.




ప్రశ్నలు:1.పై పటం దేనికి సంబందించినది?

2.పై పటంలో హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఉన్నదా?

14. 42 వ రాజ్యాంగ సవరణ లోని ముఖ్య ఉద్దేశాలు తెల్పండి.

సెక్షన్:4 మార్కులు:1x 4=4

15. “ఏక పార్టీ ఆధిపత్యం భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశానికి సరిపోదు”. మీరు దీనితో ఎకీభవిస్తున్నారా? వ్యతిరేఖిస్తున్నారా?కారణాలు రాయండి.

లేదా

ప్రశ్న:భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏవిదంగా వెనక్కి తీసుకుపోయింది?

అబ్దుల్ రహీం & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:19

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.........................................................................................................

## పాఠం:19:రాజకీయ ధోరణుల ఆవిర్భావం(1977-2000)

సెక్షన్ :1 మార్కులు :10x1/2=5

గమనిక: క్రింది వాటికి సమాదానం వ్రాయండి.

1.సరికాని జతను గుర్తించండి.

a)ఆంధ్రప్రదేశ్:YSR కాంగ్రెస్ పార్టీ b)అస్సాం: AGP c)తమిళనాడు:శిరోమణి అకాలీదళ్ d) J & K:నేషనల్ కాంగ్రెస్

2.ప్రాంతీయ రాజకీయ పార్టీలకు సంబంధించి భిన్నంగా ఉన్నదానిని గుర్తించండి.

1.DMK 2. TDP 3. నేషనల్ కాంగ్రెస్ 4. BJP

3.కింది ప్రధానులలో ఎవరు తమిళ వేర్పాటువాదుల దాడిలో మరణించారు?

1.ఇందిరా గాంధీ 2. రాజీవ్ గాంధీ 3. నెహ్రూ 4. మహాత్మా గాంధీ

4.తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1.స్వీడిష్ ఉత్పత్తిదారులు : శతఘ్నులు సరఫరా

2.సుప్రీం కోర్ట్ : శాభానో కేసు

3.తమిళ వేర్పాటువాదం : శ్రీలంక

4.చంద్రబాబు నాయుడు : TDP వ్యవస్థాపకుడు

5.మొదటి జతలోని సంబందం ఆధారంగా రెండవ జతను పూరించండి.

1. NDA : BJP 2. UPA : .............?

6.సరికాని జతని గుర్తించండి.

1.సరళీకృత ఆర్థిక విధానం ........PV.నరసింహారావు

2.టెలికాం విప్లవం ........రాజీవ్ గాంధీ

3.ఖలిస్తాన్ .........బింద్రన్ వాలే

4.ఆపరేషన్ బ్లూస్టార్ .............మొరార్జీ దేశాయి

7. “73 వ రాజ్యాంగ సవరణ” ముఖ్య ఉద్దేశ్యం ........................

1.ఎన్నికల సంస్కరణలు 2.స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాల ఏర్పాటు

3.మహిళల సంక్షేమం 4.విద్యా హక్కు చట్టం 2009

8.కింది చిత్రాన్ని పరిశీలించి మొదటి కాంగ్రెసేతర ప్రదానమంత్రి ఎవరు ?



9.కింది చిత్రాన్ని పరిశీలించి ఎవరు రెండు రూపాయలు కిలో బియ్యం, మద్యపాన నిషేధం వంటి సంస్కరణలు చేశారు?



10. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కౌలుదార్ల పేర్లను నమోదు చేసి,వాళ్ళ హక్కులను కాపాడటానికి చేపట్టిన ఆపరేషన్......?

సెక్షన్:2 మార్కులు:2x1=2

11.కింది చిత్రంలోని నాయకుడిని గుర్తించి అతడికి సంబంధించి సరికాని వ్యాఖ్యను రాయండి.



1.పై చిత్రంలోని వ్యక్తి VP.సింగ్.మొదటి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధానిగా పని చేసారు.

2.భారతదేశంలో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి రుణాల కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థతో చర్చించాడు.

3.ప్రభుత్వ ఉద్యోగాలలోనూ,విద్య సదుపాయాలలోను ఇతర వెనుకబడిన తరగతులకు(OBC లకు) రిజర్వేషన్లు ఉదాలని సిఫారస్ చేసిన మండల కమీషన్ ను ఏర్పాటు చేశాడు.

12. “విధాన పక్షపాతం” అనగానేమి?

సెక్షన్:3 మార్కులు:2x2=4

13.దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలేవి ?

14.పంజాబ్ లోని బింద్రన్ వాలే గురించి లేదా సిక్కు ఉద్యమం గురించి రాయండి.

సెక్షన్:3 మార్కులు:1x4=4

15.చిత్రాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు: 1.నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ప్రధానులుగా పని చేసిన వారెవరు?

2.అన్ని సంకీర్ణ ప్రభుత్వాలలో భాగాస్వామ్యమైన పార్టీ ఏది ?

3.యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి భయట నుండి మద్దతు ఇచ్చిన పార్టీ ఏది ?

4. NDA ని విస్తరించండి? ( లేదా)

ప్రశ్న: స్వాతంత్ర్యనంతరం రెండవ దశలో పార్టీ వ్యవస్థలో ప్రధాన మార్పులను గుర్తించండి.

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:20

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

........................................................................................................................

## పాఠం:20:ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం,భారతదేశం

సెక్షన్ :1 మార్కులు :6x1/2=3

గమనిక: క్రింది వాటికి సమాధానం వ్రాయండి.

1.తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1.శాశ్వత సభ్య దేశాలు:వీటో అధికారం 2.వార్సా ఒప్పందం: రష్యా 3.కాంగో స్వాతంత్ర్యం : 1960 4.నెహ్రూ : NATO

2.కింది చిత్రాన్ని పరిశీలించండి మరియు oct,24,1945 న స్థాపించిన ఆ సంస్థ పేరేమిటి ?

3.సరికాని జతను గుర్తించండి.

A) యాసర్ అరాఫత్ ------PLO

B) గోర్బచేవ్ -----------గ్లాస్ నోస్త్,పెరిస్ట్రోయిక

C) జుల్ఫికర్ అలీ బుట్టో ----లక్నో ఒప్పందం

4.కింది దేశాలను ఉత్తరం నుండి దక్షిణం కు రాయండి.

పాలస్తీనా , సౌదీఅరేబియా , ఆస్ట్రేలియా , USSR

5.మొదటి జతలోని సంబంధం ఆదారంగా రెండవ జతను పూరించండి.

1.UNESCO : ప్యారిస్ 2. UNICEF : ..................?

6.కింది వారిలో మొదట అంతరిక్షంలోకి వెళ్ళిన మానవుడు ఎవరు?

1.నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ :USA 2.సునీతా విలియమ్స్ : ఇండియా 3.యూరీ గగారిన్ : USSR 4.రాకేశ్ శర్మ : ఇండియా

సెక్షన్ :2 మార్కులు :2x1=2

గమనిక: క్రింది వాటికి సమాధానం వ్రాయండి.

7.భద్రతా మండలి లోని శాశ్వత సభ్య దేశాలను తెల్పండి?

8. “అలీన విధానం” అనగానేమి?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

గమనిక: క్రింది వాటికి సమాధానం వ్రాయండి.

9.గ్రాఫ్ ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాదానాలు రాయండి.




రేఖాచిత్రం 1 : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

ప్రశ్నలు: 1.ఏ దేశం ఎక్కువగా అణ్వాయుధ నిల్వలను కలిగి ఉంది ?

2.పై గ్రాఫ్ లో ఆయుద నిల్వలను పెంచుకోవడానికి పోటీపడ్డ దేశాలేవి ?

10.పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ప్రశ్నలు: 1.ఏ దేశం పాలస్తీనా ను ఆక్రమించింది ?

2.1947 లో UNO చే కొత్తగా ఏర్పాటు చేయబడిన దేశం ఏది ?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

11.ప్రపంచంలో శాంతి నెలకొల్పటానికి ఐక్యరాజ్యసమితి నిర్వహించే వివిధ పాత్రలు ఏమిటి ?

లేదా

ప్రశ్న: ఐక్యరాజ్యసమితి శాశ్వత శాంతి, మానవ అభివృద్ధి అన్న రెండు ఉద్దేశాలతో ఏర్పడింది. అదే సమయంలో అది దేశాల స్వయం ప్రతిపత్తిని గుర్తించి ప్రపంచ శాంతికి ముప్పు లేదా తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన వంటి సందర్భాల్లో తప్పించి దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోనని మాట ఇచ్చింది.

ప్రశ్నలు: 1.ఏ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ని స్థాపించారు?

2.ఐక్యరాజ్యసమితి యొక్క ముక్య ఉద్దేశాలు ఏవి ?

3.యుద్ధ నివారణకు రెండు నినాదాలు రాయండి.

4.ప్రపంచ యుద్ధాల తర్వాత ఏ సంస్థలను ఏర్పాటు చేసారు?

సెక్షన్ :5 మార్కులు :4x1/2=2

12.కింది ప్రదేశాలను ప్రపంచ పటంలో గుర్తించండి.

1.వీటో అధికారం ఉన్న ఒక దేశం 2.WHO ప్రధాన కార్యాలయం 3.ఎర్ర సముద్రం 4.భారతదేశ రాజధాని

లేదా

1.బాండుంగ్ సమావేశం జరిగిన దేశం 2.జపాన్ 3. USA 4. కాస్పియన్ సముద్రం

అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి

<u>అదనపు సమాచారం:</u>

* ఐక్యరాజ్యసమితి ఏర్పడినప్పుడు దాంట్లో సభ్యులుగా 54 దేశాలు ఉండగా ప్రస్తుతం(2014లో ) 193 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

* ఫిడేల్ కాస్ట్రో లాటిన్ అమెరికా దేశాలలో సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేశాడు.

* NATO(ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ) ని 1949 లో USA ఏర్పాటు చేసింది.

*మెక్ మోహన్ రేఖ:ఇండియా మరియు చైనా మధ్య సరిహద్దు గా ఉన్నది.

*జెరూసలేం: యూదులకు,క్రైస్తవులు,ముస్లింలకు పవిత్ర స్తలం.

*పంచశీల ఒప్పందం: 1954 లో ఇండియా మరియు చైనా మధ్య జరిగింది.

*PLO: పాలస్తీనా విముక్తి సంఘం.

*1949 లో చైనా కమ్యునిస్ట్ గణతంత్ర రాజ్యం అయినది .

*జియానిస్ట్ ఉద్యమం : యూదులకు ప్రత్యేక దేశం కోసం చేసిన ఉద్యమం.

*NAM(అలీనోద్యమం ) మొదటి సమావేశం 1961 లో యుగోస్లేవియాలో ని బెల్ గ్రేడ్ లో జరిగింది.

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:21

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.......................................................................................................

## పాఠం:21:సమకాలీన సామాజిక ఉద్యమాలు

సెక్షన్ :1 మార్కులు :10x1/2=5

1.కింది సమాచారాన్ని పూరించండి.

A)పౌర హక్కుల ఉద్యమం : USA B)భోపాల్ గ్యాస్ దుర్ఘటన : ............??

2.కింది చిత్రం మార్టిన్ లూథర్ కింగ్ కి సంబంధించినది.కింగ్ ఇచ్చిన ప్రఖ్యాతి గాంచిన నినాదం రాయండి.



3.భిన్నమైన దానిని గుర్తించండి.

1.సైలెంట్ వ్యాలీ ఉద్యమం 2.నర్మదా బచావో ఆందోలన్ 3.గ్రీన్ పీస్ ఉద్యమం 4.పౌర హక్కుల ఉద్యమం

4.కింది వాటిలో భోపాల్ గ్యాస్ దుర్ఘటనతో సంబంధం ఉన్న కంపెనీ ఏది ?

1.డౌవ్ కంపెనీ 2.నోకియా 3. హోండా 4. కార్గిల్ కంపెనీ

5.యుద్ధం చేయడానికి “మేము వెళ్లం” అని నిరాకరించినవారు ఎవరు ?

1.వియత్నాం లోని సైన్యం 2.వియత్నాం లోని రైతులు 3.అమెరికా సైనిక అధికారులు 4.అమెరికా లోని పౌరులు

6. “కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్” చేపట్టిన ఉద్యమం .................

1.చిప్కో ఉద్యమం 2.గ్రీన్ పీస్ ఉద్యమం 3.సైలెంట్ వ్యాలీ ఉద్యమం 4.సారా వ్యతిరేఖ ఉద్యమం

7.మొదటి జత ఆధారంగా రెండవ జతను పూరించండి.

1. ఇరోమ్ షర్మిల : సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం రద్దు కోసం పోరాటం చేసినది.

2.మేధాపాట్కర్ : .............??

8. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దు పరచడానికి ఉన్న అంశాలను పరిశీలించడానికి ప్రభుత్వం నియమించిన సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి ఎవరు?

1.జస్టిస్ KT.షా 2. జస్టిస్ జీవన్ ఆనంద్ 3. జస్టిస్ BP.జీవన్ రెడ్డి 4. జస్టిస్ KG.బాలకృష్ణ

9.తప్పు గా ఉన్నదానిని గుర్తించండి.

1.మైరా పైబీ అనగా కాగడాలు పట్టుకున్నవాళ్ళు అని అర్థం.

2.సెంటర్ ఫర్ సైన్సు & ఎన్విరాన్మెంట్ అన్న దానిని 1980 లో అనిల్ అగర్వాల్ స్థాపించారు.

3.USSR చివరి దశలో చెర్నోబిల్ లో ఉన్న అణు కర్మాగారంలో పెద్ద ప్రమాదం జరిగింది.

4.సారా వ్యతిరేఖ ఉద్యమం 1992 లో దూబగుంట్ల లో ప్రారభం అయినది.

10.START అనగా :: వ్యూహాత్మక ఆయుదాల తగ్గింపు ఒప్పందం. మరి SALT అనగా : .......................?

సెక్షన్ :2 మార్కులు :2x1=2

11.సారా కు వ్యతిరేఖంగా రెండు నినాదాలు రాయండి.

12. “నయా ఉదారవాదం” అనగానేమి?

సెక్షన్:3 మార్కులు :2x2=4

13.ఉద్యమాలు/సంఘటనలు -వాటితో సంబంధం ఉన్న రాష్ట్రాలను భారతదేశ పటంలో గుర్తించండి.




1.సారా వ్యతిరేఖ ఉద్యమం

2.భోపాల్ గ్యాస్ దుర్ఘటన

3.మైరా పైబీ ఉద్యమం

4.సైలెంట్ వ్యాలీ ఉద్యమం

14.సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి ?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

15.పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాదానాలు రాయండి.




ప్రశ్నలు:1.ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది ?

2.నర్మదా నది జన్మస్థానం ఏది ?

3.సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ కి వ్యతిరేఖంగా చేపట్టిన ఉద్యమం ఏది ?

4.నర్మదా నది ఏ సముద్రంలో కలుస్తున్నది ?

లేదా

ప్రశ్న: మణిపూర్ లో చేపట్టిన “మైరా పైబీ” ఉద్యమం గురించి రాయండి.

**మీకు తెలుసా...........1.UNO సెక్రటరీ జనరల్ : అంటానియో గెటారస్

2.ప్రదాన సమాచార కమీషనర్: సుదీర్ భార్గవ

అబ్దుల్ రహీం & శీల రంగస్వామి

# సాంఘిక శాస్త్ర ఫోరం ,కర్నూలు

## రోజువారీ పరీక్ష:22

తరగతి:10 మార్కులు:15 సమయం :30 నిమిషాలు

.......................................................................................................

## పాఠం:22:పౌరులు,ప్రభుత్వాలు

సెక్షన్ :1 మార్కులు :10x1/2=5

గమనిక: కింది అన్ని ప్రశ్నలకు సమాదానాలు రాయండి.

1.కింది వారిలో ఎవరు న్యాయ సేవా ప్రాధికార సంస్థ ద్వారా ప్రయోజనం పొందుతున్నారు?

1.సైనికులు 2.ప్రభుత్వ ఉద్యోగులు 3.పారిశ్రామికవేత్తలు 4.బలహీన వర్గాల ప్రజలు

2.కేంద్ర ప్రభుత్వంలో అత్యున్నత అప్పీలేట్ అధికారి ఎవరు ?

1.ప్రజా సమాచార అధికారి 2.రాష్ట్ర సమాచార అధికారి 3.రాష్ట్ర ప్రజా సమాచార అధికారి 4.కేంద్ర సమాచార అధికారి

3.ఏ హక్కు "విద్యార్థులు తాము రాసిన పరీక్షా పత్రంలోని జవాబులకు సంబంధించి వచ్చిన మార్కులను సరి చూసుకొనే అవకాశం కల్పించింది" ?

1.జీవించే హక్కు 2.బాలల హక్కు 3.న్యాయ సేవా ప్రాదికారిక హక్కు 4.సమాచార హక్కు చట్టం

4.సమాచార హక్కు చట్టంలోని అంశాలను సవరించే అధికారం ఎవరికీ కలదు?

1.సుప్రీం కోర్ట్ 2. పార్లమెంటు 3.రాష్ట్రపతి 4.గవర్నర్

5.కింది వాటిలో ఏ రకమైన సమాచారాన్ని పౌరులు పొందటానికి వీలు లేదు ?

1.సంస్థ వివరాలు,విధులు,బాధ్యతలు

2.సంస్థలోని అధికారులు,ఉద్యోగస్తుల అధికారాలు,విదులు

3.సబ్సిడీ పథకాల అమలు విధానం,దానికి కేటాయించిన నిధులు

4.ఒక వ్యక్తి జీవితానికి లేదా భౌతిక భద్రతకు భంగం కలిగించే సమాచారం

6.మొదటి జతలోని సమాచారం ఆదారంగా రెండవ జతను పూరించండి.

1.బాల నేరస్తుల న్యాయ చట్టం : 1986 2.సమాచార హక్కు చట్టం : ..............??

7.లోక్ అదాలత్ యొక్క ప్రయోజనాలకు సంబందించి సరికాని దానిని గుర్తించండి.

1.ఎటువంటి కోర్ట్ రుసుము ఉండదు.

2.వివాదాల వేగవంత విచారణ.

3.విదానంలో వెసలుబాటు.

4.వివాదంలోని కక్షిదారులు నేరుగా జడ్జితో సంభాషించడానికి వీలు లేదు.

8.బాల నేరస్తుల వయస్సుకు సంబంధించి సరి అయినది.

1) 17 సంవత్సరంల లోపు బాలికలు

2) 19 సంవత్సరంల లోపు పిల్లలు

3) 17 సంవత్సరంల లోపు బాలురు

4) 17 సంవత్సరంల లోపు పిల్లలు

9. NALSA ని విస్తరించుము.

10.సరికాని జతను గుర్తించండి.

1.న్యాయ సేవల పీఠాల చట్టాన్ని మొదట 1987 లో చేసారు.

2.న్యాయ సేవా పీఠాల చట్టం ని 1994 మరియు 2002 సవరించారు.

3.జిల్లా న్యాయ సేవల ప్రాధికారి సంస్థకు జిల్లా జడ్జి ఎక్స్-అఫీషియో చేర్మెన్ గా ఉంటారు.

4.మండల న్యాయ సేవల సంఘానికి అధిపతిగా సీనియర్ సివిల్ జడ్జి ఉంటారు.

5.పాఠశాలకు మొదటి అప్పీలేట్ అధికారి గా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఉంటారు.

సెక్షన్ :2 మార్కులు :2x1=2

11.జవాబుదారి తనం అనగానేమి ?

12.సివిల్ వివాదాల కిందికి వచ్చే అంశాలను రాయండి ?

సెక్షన్ :3 మార్కులు :2x2=4

13.లోక్ అదాలత్ ల ఉద్దేశాలు ఏమిటి ?

14.సమాచార హక్కు చట్టం నుండి మినహాయించిన అంశాలేవి ? (లేదా) సమాచార హక్కు చట్టంలోని ఎటువంటి సమాచారాన్ని కోర్ట్ ల ద్వారా కూడా పొందడానికి వీలు లేదు ?

సెక్షన్ :4 మార్కులు :1x4=4

15. “సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో శక్తి వంతమైన ఆయుధం”. మీ అభిప్రాయంని రాయండి.

లేదా

ప్రశ్న: సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వ పనిని మెరుగుపరచడం , పర్యవేక్షించడం ఎలా సాధ్యమవుతుంది ?

అదనపు సమాచారం: 1.రాష్ట్రపతి : శ్రీ రాం నాథ్ కోవింద్, 2.ఉపరాష్ట్రపతి : శ్రీ వెంకయ్యనాయుడు,
3.ఆర్థికశాఖా మంత్రి : smt నిర్మలా శీతారామన్
4.ప్రధాన ఎన్నికల అధికారి : సునీల్ అరోరా 5.RBI గవర్నర్ : శక్తి కాంత్ దాస్

*.............. WISH YOU ALL THE BEST................*

*అబ్దుల్ రహీమ్ & శీల రంగస్వామి*